# పెద్దలకు మాత్రమే



## పెళ్ళాడుతావా?

అలపర్తి రామకృష్ణ

### హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ. సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఛక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరైపోతాయి

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

సాయి ప్రేమలో పడ్డాడు.

ఆమె తలస్నానం చేసి ఎండలో జుట్టు ఆరబెట్టుకుంటూ దువ్వెనతో చిక్కు తీసుకుంటున్నది. ఉదయభానుడిలా ఆమె మొహం ఎంతో ప్రకాశవంతంగా మిలమిలలాడుతూ వుంది.

సాయిని చూసి చిరునవ్వు నవ్వింది.

ఆ నవ్వుల వెలుగు భరించలేక ఓ క్షణం కళ్ళు మూసుకున్నాడు. ఆ క్షణంలో గుండె కొట్టుకోవడం మర్చిపోయింది

ఆ వసంతయామిని రూపం అతని గుండెల్లో చోటుచేసుకుంది.

అప్పుడప్పుడు కర్టెను కొద్దిగా తొలగించి సాయివైపు తొంగి, తొంగి చూస్తూ వుందామె. సూర్యుడు ఉదయించి మళ్ళీ తెల్లనిమబ్బుల చాటుకు తప్పుకున్నట్టుగా వికసించిన ఎర్రగులాబి గాలికి అటూయిటూ ఊగుతూ రెమ్మలచాటున దాక్కున్నట్టుగా అన్పించిందతనికి.

అర్చన ఇంటికి అతను వెళ్ళినపుడు ఆమె తల్లిదండ్రులు ఇంట్లో లేరు.

ఇంటిముందున్న పూలమొక్కలమధ్య వనదేవతలా కన్పించిందామె.

తల్లిదండ్రులు ఇంట్లో వున్నప్పుడు కిటికీలోంచి చూడటమో, డోర్ కర్టెన్ లోనుంచి తొంగి చూడటమో చేస్తూ వుండేది. ఇప్పుడేమో బాగా పరిచయం వున్నట్టుగా కలుపుగోలుగా మాట్లాడటం మొదలు పెట్టింది అర్చన.

టీ కలుపుకొని అతనికో కప్పు ఇచ్చి తను మరోకప్పు తెచ్చుకొని అతనికి ఎదురుగా కూర్చుని అతని కళ్ళలోకి చూస్తూ కూర్చుంది.

మాగ్నటిక్ వేవ్స్‌లా ఆమె కళ్ళలోనుంచి ప్రేమ సందేశాలు అతని కళ్ళల్లోకి చొచ్చుకుపోయాయి.

ఒత్తుగా, పొడుగా వున్నజుట్టు ఆమె వెన్నును కప్పేసి, లేత రంగులో వున్న చెంపల్ని, మెడను స్పృశిస్తూ వుంది. ఆమె నడుస్తున్నప్పుడు హాయి గొలికేస్తూ అటుఇటూ కదులుతూ పిరుదులు దాటి వుండే వాలు జడ ఇప్పుడామె ఎన్నో వేల కులుకుతూ చూస్తుంది.

ఆమె పొడుగాటి జడ అంటే సాయికి ఎంతో ఇష్టం.

ఆ క్షణంలో ఆమెను తన కౌగిట్లో బిగించి చెవుల్లో ఏవేవో గుసగుసలు చెప్పాలనిపించిందతనికి. తన కోర్కెను గుండెల్లోనే దాచుకున్నాడు.

ఆమె సౌందర్యాన్ని ఆత్రంగా తాగుతున్నట్టు టీ కప్పు ఖాళీ చేసేశాడు. ఆమెను ఎన్నో అడగాలనుకున్నాడు. కానీ అతని పెదవులకు సంకెళ్ళు వేసింది అతని మనస్సు.

ప్రేమ గీతంలో పంక్చుయేషన్ మార్కులా, సెమికోలన్‌లా మారిపోయాడతను.

కొంతసేపయ్యాక మాట్లాడుకోవడానికి మాటలు దొరకలేదు వాళ్ళకి. మౌనంగా ఒకరినొకరు చూస్తూ వుండిపోయారు.

"చీకటి పడుతోంది. అమ్మ నాన్న వచ్చే టైమయింది" అంది అర్చన.

తప్పుచేసిన వాడిలా కంగారుపడుతూ వెళ్ళిపోయాడతను. అతని వాలకం చూసి నవ్వుకుందామె.

* * *

ఓ ముద్దివ్వమని ధైర్యంగా అతనడిగితే ఆమె అభ్యంతరం పెట్టేది కాదు గాని, అతను ముద్దివ్వమని అడగటానికే వెనుకాడాడు. ఆమె సన్నిధిలో కొన్ని క్షణాలు గడిపితే చాలు జీవితంలో మరొకటి కోరేది లేదనుకున్నాడు. హద్దులు దాటితే ఆమె మనస్సు నొచ్చుకుంటుందేమోననుకున్నాడు.

* * *

ఎమ్.ఎస్.సి చదవడానికి విశాఖపట్టణం వెళ్ళాడు సాయి.

ఆ రెండేళ్ళలో అతను కలలో కూడా ఊహించని సంఘటన జరిగిపోయింది. చిరునామా కోసం వెతుక్కుంటూ వుంది విషాదం.

అర్చనకు పెళ్ళి కుదిరింది. ఆ విషయం తెల్సిన దగ్గరనుండి అతని మనస్సు అతనిలో లేదు. ధైర్యంచేసి తల్లిదండ్రులతో చెబితే ఆ పెళ్ళి ఆగిపోయేదేమో. ఆ దుఃఖాన్ని భరించడానికి హాస్య హృదయం చాలదు. వేయి

## సెంటర్ సెన్సేషన్

**ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు.**




హృదయాలు కావాలతనికి.

పెళ్ళికి వెళ్ళాడు సాయి.

అర్చన దగ్గరకెళ్ళి నిలబడ్డాడు.

పెళ్ళి ముస్తాబులో ఆ అందాల భరిణెను చూసి మూర్ఛ వొచ్చినంత పనయిందతనికి.

ఆమె కనుగొలకుల్లో నీళ్ళు కదలడం గమనించాడు సాయి.

వాళ్ళిద్దరూ ఒకరినొకరు తదేకంగా చూసుకోడం అర్చన కొత్తమొగుడు గమనించి సాయివైపు గుర్రుగా చూశాడు.

గాయపడిన మనస్సుతో తిరిగి విశాఖపట్టణం వొచ్చేశాడు సాయి. చదువు పూర్తయ్యాక అక్కడే ఉద్యోగం వచ్చింది. తల్లిదండ్రులు చనిపోవడంతో పొలాలన్నీ కౌలుకిచ్చి విశాఖపట్టణంలోనే స్థిరపడిపోయాడు. నాలుగు తరాలకు సరిపడంత ఆస్తివుంది.

పెళ్ళి చేసుకోవాలనే ఆలోచనే అతనికి రాలేదు.

ఏదో భయం అతన్ని ఆవరించి వుంది.

ఐదేళ్ళు గడిచాయి.

అర్చనను చూడాలనిపించింది.

వెంటనే ప్రయాణమై ఆ ఊరు చేరుకున్నాడు.

అర్చనను చూడగానే తడబడిపోయాడు. లేత తమలపాకులాంటి అందం స్థానంలో ముద్దమందారం అందాలు సంతరించుకుంది. ఆమెలో పసితనపు ఛాయలు పోయి, నిండుదనం చోటు చేసుకుంది. మనిషి గంభీరంగా ఎవరికీ అర్థంగాని స్త్రీ మూర్తిలా కన్పించింది.

ఆమె భర్త పచ్చి తాగుబోతు. రాత్రిళ్ళు క్లబ్బులో పేకాట ఆడుతూ కాలం గడుపుతూ వుంటాడు. కష్టపడి పనిచేసే మనస్తత్వం కాకపోవడంతో వున్న ఉద్యోగం కాస్తా ఊడిపోయింది. వాళ్ళు వుంటున్న ఇల్లు కూడా తాకట్టులో వుంది.

అతను వెళ్ళగానే వేడివేడి పకోడీలు ప్లేటులో పెట్టి అతనికి ఇచ్చింది. గదిలో భర్త వున్నా లెక్క చేయకుండా వొచ్చి అతని పక్కనే కుర్చీలో కూర్చుంది.

పకోడీలు తినడం మర్చిపోయి ఆమె వేపే ఆరాధనగా చూస్తూ కూర్చుండిపోయాడు సాయి.

వాళ్ళిద్దర్నీ ఓరకంట గమనిస్తూనే తన ఉద్యోగం పోయిన సంగతి, అప్పుల సుడిగుండంలో తనెలా చిక్కుకుపోయిందీ చెప్పుకుపోతూ వున్నాడు అర్చన భర్త ఆనందరావు.

మిత్రుల సహాయంతో అర్చన భర్తకు ఉద్యోగం కుదిర్చాడు. ఆమె వద్దంటున్నా వినకుండా ఆనందరావుకు ఖర్చులకు వుంచమని పదివేలిచ్చాడు.

మళ్ళీ తిరిగి విశాఖపట్టణం వొచ్చేశాడు సాయి.

తిరిగొచ్చేటప్పుడు గుమ్మం దగ్గర నిలబడి చిరునవ్వుతో వీడ్కోలు చెప్పిన ఆమె రూపమే ఇప్పుడతని ప్రతి రక్తం బిందువులో చోటుచేసుకుంది. ఆ రూపాన్ని చెరుపుకోలేడు. దగ్గరవ్వలేడు! అదే అతని పరిస్థితి.

ఐదు సంవత్సరాలు గడిచాక అర్చన దగ్గరనుండి ఉత్తరం వొచ్చింది సాయికి.

"శ్రీ సాయిగార్కి,

నమస్సులు

నా జీవితం మరీ దుర్భరం కాబోతున్నది.

ఒకసారి మీరొచ్చి వెళ్ళండి.

మీ రాక కోసం ఎదురుచూస్తూ"

అర్చన

ఆ ఉత్తరం చూడగానే కంగారుపడ్డాడు సాయి. ఎప్పుడూ ఉత్తరం రాయని అర్చన జెండేలు పడుతూ ఉత్తరం రాసిందంటే ఏదో ఘోరం జరగబోతున్నదని ఊహించాడు.

బ్యాంకులోనుంచి డబ్బు డ్రావేసి ఊరికి ప్రయాణమయ్యాడు. అర్చన వాళ్ళింటికి సాయి వెళ్ళేసరికి ఆనందరావు ఇంట్లో లేడు.

చేతిలో డబ్బు లేకపోయేసరికి ఇంట్లో వస్తువులన్నీ అమ్మేశాడుట. అర్చన మెడలోని మంగళసూత్రం కూడా అమ్మకానికి పోయింది. అంతటితో ఆనందరావు 'మంచితనం' ఆగలేదు.

భార్యను కూడా అమ్మకానికి పెట్టాడు. హోల్‌సేల్‌గా ఒక్కడికే ఆమె శరీరాన్ని అమ్మితే నష్టం వొస్తుందేమోనని రిటైల్‌గా అమ్మకానికి పెట్టాడు.

పెద్దపెద్ద కంట్రాక్టర్లు ఆనందరావు



**ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.**

మట్టూ చేరారు బెండర్లు దాఖలుచేస్తూ.

సాయికి అన్ని విషయాలు పూసగుచ్చినట్టు చెప్పింది అర్చన.

ఆనందరావు వచ్చాక వివాళ్లు పెట్టాడు సాయి.

"నా వస్తువులను నేను అమ్ముకుంటే తప్పేముంది?" తలొంచుకునే అన్నాడు ఆనందరావు.

"అర్చన వస్తువా అమ్ముకోవడానికి?"

"అమూల్యం... విలువ కట్టలేము ఈ వస్తువుకి... గల్ఫ్‌లో పెట్రోలు బావి లాంటిది అర్చన. ఎంత తోడినా పెట్రోలుకు లోటు వుండదు. ఆమె నా పక్కన వుంటే నేను అరబ్ షేక్‌నే" అన్నాడు నవ్వుతూ ఆనందరావు.

భర్తను పురుగులా చూస్తూ, అసహ్యించుకుంటూ, ఏడుస్తూ లోపలికి వెళ్ళింది అర్చన.

"పిచ్చి, పిచ్చి ఆలోచనలు మానేసి బుద్ధిగా ఏదైనా వ్యాపారం చేసుకో కావాలంటే పాతికవేలు యిస్తాను"

ఆ మాట వినగానే ఆనంద భరితుడయ్యాడు ఆనందరావు. సాయి చెప్పినదానికల్లా 'ఊ' కొట్టాడు, తలూపాడు.

సాయి ఇచ్చిన పాతికవేలని బ్రాందీ సీసాలుగా మార్చివేశాడు ఆనందరావు. ఇతరుల జోలికి పోకుండా తన వ్యాపారం తనే చూసుకున్నాడు. ఆరోగ్యం పాడయి ఆసుపత్రి పాలయ్యాడు మొదట. ఆ తరువాత శ్మశానం పాలయ్యాడు.

ఆనందరావు చనిపోయాడని తెలిసి అర్చనను పలుకరించడానికి వచ్చాడు సాయి.

తనతో పాటే అర్చనను తీసుకు వెళ్ళాలనే దృఢమైన నిర్ణయంతో వచ్చాడు సాయి. అర్చన తల్లిదండ్రులు తప్పితే వచ్చిన బంధువులంతా వెళ్ళిపోయారు.

ఆమె గదిలో ఒంటరిగా ఉన్నప్పుడు అసలు విషయం కదిపాడు సాయి.

"నాతో కాపురం చెయ్యి... నా ఊపిరిగా నిన్ను భావించుకుంటున్నాను"

"పది సంవత్సరాలకు ముందు ఈ మాట అనివుంటే మీతోపాటు ఎక్కడికి రమ్మన్నా వచ్చివుండేదాన్ని. పిరికితనంతో నన్ను పోగొట్టుకున్నారు"

"అసలు విషయం నీకు తెలీదు. ఆరోజుల్లో నామీదనాకే ఏదో అపనమ్మకం ఏర్పడింది. ఎస్.ఎస్.సి చదివే రోజుల్లో వేశ్యవాడల్లో వుండే ఇద్దరు, ముగ్గురు అమ్మాయిల దగ్గరకు వెళ్ళాను. నాలో స్పందన కలగలేదు. పెళ్ళి చేసుకొని నీకు ద్రోహం చెయ్యడం ఇష్టం లేక, నీమీద ప్రేమను చంపుకోలేక, నీకు దూరంగా వుండలేక నానా ఇబ్బంది పడ్డాను.

"నీ మనస్సులో పూర్తిగా నీ రూపం ప్రతిష్ఠించుకొని మరో అమ్మాయి దగ్గరకు వెళితే నీలో స్పందన చలనం ఎలా కలుగుతుంది. ఆ ప్రయోగం ఆరోజుల్లో నామీద చేసివున్నట్లయితే ఎంతో సంతోషించేదాన్ని" అందామె.

సాయికి జ్ఞానోదయం అయ్యింది.

"ఇప్పటికీ మించిపోయిందేముంది. నాతో కాపురం చెయ్యరాదూ!" ఆమెను అర్థించాడు.

"నా మనస్సులో పదేళ్ళ కిందటి నీ రూపం మెదులుతూ వుంది. అమాయకంగా, సుకుమారంగా వుండే అప్పటి నీ రూపం నా మనస్సులోనుండి చెదిరిపోలేదు. నీ కళ్ళల్లో అప్పటికాంతి ఇప్పుడు లేదు. ఊహల్లో అప్పటి నా ప్రియుడితో తేలిపోతూవుంటాను. ఎప్పుడూ సుందరస్వప్నాలు కంటూ వుంటాను. ఇప్పుడు మీతో వస్తే నేను మిమ్మల్ని ప్రేమించలేను. ఎందుకంటే ఇప్పుడు ప్రేమించలేను. మీరు నావైపు జాలిగా చూస్తారు. ఆ జాలి చూపులు భరించలేను. నన్నిలా వదిలేయండి.

అర్చన మాటలు అతని చెవిలో పడగానే.

హి లాస్ట్ సెన్సేషన్...

**వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ ***